కేజీబీవీలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

## దేశాభివృద్ధికి విద్యార్థులు పాటుపడాలి

జనగామ రూరల్, సెప్టెంబర్ 30: దేశాభివృద్ధికి విద్యార్థులు తమ వంతు బాధ్యత నిర్వహించాలని పలువురు కోరారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని మండలంలోని చౌడారంలోని కీజీవీబీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. జాతీయ పతకాలతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషలాఫీసర్ రాణి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో మహనీయుల పాత్రను వివరించారు. మహనీయులు చూపిన బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, అనూష, హసీనాబీ, రాధిక, మాధవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 30 : లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో శనివారం స్థానిక వీవర్స్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ రీజియన్ పూర్వ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ అవసరార్థులకు సేవ చేయడంలో గొప్ప సంతృప్తి ఉంటుందన్నారు. క్లబ్ రీజియన్ పూర్వ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యుడు శ్రీరామ్ సంధ్యారాణి పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టీ నాగరాజు, మిలీనియం క్లబ్ అధ్యక్షుడు కామిని శ్రీనివాస్ బాబు, క్లబ్ ప్రతినిధులు దాసరి సుమన్, బొంతపల్లి నాగరాజు, రాంతేజ, చల్ల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## శివునిపల్లిలో ఆయూష్ మెడికల్ క్యాంపు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 30 : మండలంలోని శివునిపల్లిలో తెలంగాణ ఆయూష్ శాఖ ఆధ్వర్యంలో శనివారం యూనాని మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్లు జునైడి, జనార్దన్ 80 మంది రోగులను పరీక్షించి మందులు అందించారు. బీపీ, షుగర్ వ్యాధులను నియంత్రించేలా సూచనలు చేశారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో డేవిడ్, సీహెచ్‌వో వెంకటస్వామి, ఆయుష్ ఫార్మాసిస్ట్ శివరాం, ఏఎన్ఎం ప్రేమలత పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

కొడకండ్ల, సెప్టెంబర్ 30 : మండలంలోని కడగుట్ట తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాలోత్ మంచా కూతురు మాలోత్ అమ్ములు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కూందురు వెంకటేశ్వర్ రెడ్డి, కొడకండ్ల మార్కెట్ చైర్మన్ పేరం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యాక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా మంగ్యా, పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ కోటగిరి కుమారస్వామి, శ్రీను, మోహన్, కుంచం హరీశ్ పాల్గొన్నారు.

## నేడు హనుమకొండలో గౌడ గర్జన సభ

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 30 : హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఆదివారం గౌడ గర్జన సభ నిర్వహిస్తున్నట్లు గౌడ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ గడ్డం రాజు తెలిపారు. శనివారం మండలంలోని ఒబులాపూర్, తమ్మడపల్లి(జీ) గ్రామాల్లో గౌడగర్జన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మండలాధ్యక్షుడు మేరుగు నర్సింగం, కార్యదర్శి తాళ్లపల్లి మహేందర్, గీత కార్మికులు కొమురయ్య, రాజేందర్, మల్లయ్య, మొగిలి, సమ్మయ్య, కుమారస్వామి, యాదయ్య, లక్ష్మయ్య, రవి, కుమార్ వెంకన్న పాల్గొన్నారు.

# రక్తదానంతో బాధితుల ప్రాణాలు కాపాడాలి

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 30: రక్తదాతలు ప్రాణదాతలని, ఇందులో యువత భాగస్వాములు కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్‌లో షాహిద్ భగత్ సింగ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎం దవాఖాన వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శనివారం వర్ధన్నపేట ఏసీపీ డీ రఘుచందర్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, వందేమాతరం ఫౌండేషన్ అధినేత తక్కళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చాన్నరు. రక్తదానంపై ఆపోహలు వీడాలని యువతకు సూచించారు. ఆరోగ్యవంతులు ఏడాదిలో రెండు సార్లు రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానంపై ప్రజల్లో చైతన్యం పెంచాలన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయమన్నారు. మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిందని ఆయన కొనియాడారు. ఆనంతరం రక్తదాతలకు మంత్రి ఎర్రబెల్లి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు., బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ గాంధీనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, పోతుగంటి నర్సయ్య, శీల లింగయ్య, కూనబోయిన కుమార్, ఎడవెల్లి సోమేశ్వర్, ఎనుగుతల ఆశోక్, రాపర్తి సోమేశ్వర్, మూల వెంకటేశ్వర్లు, పసులాది ప్రశాంత్, బీరెల్లి రవివర్మ, నల్లపు రాజశేఖర్, బొడిగె ప్రదీప్, ఒంటెల మహేందర్‌రెడ్డి, ఎలమకంటి సందీప్, కమ్మగాని వెంకన్న, కోస రాంరెడ్డి, కటారి పాపారావు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో ఉద్యోగ నియామక పత్రాలు పొందిన యువకులతో కార్మికశాఖ అధికారులు

## జాబ్ మేళాలో 127 మందికి నియామక పత్రాలు అందజేత

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 30 : తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ, సెట్విన్ సంస్థ సంయుక్తంగా శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రోడ్డుమార్గంలోని ఓంసాయి గార్డెన్‌లో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించారు. 18 ప్రైవేట్ కంపెనీలు ఉద్యోగాల కల్పనకు ముందుకు రాగా, 245 మంది యువకులు మేళాకు హాజరయ్యారు. వీరిలో అర్హులైన 127 మందికి జిల్లా సహాయ కార్మికశాఖ అధికారి ఆర్ కుమార స్వామి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, సూరిబాబు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారి కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల ద్వారా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఉచిత విద్య కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఉద్యోగాలు పొందిన యువకులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## నేడు 'సంఘం శరణం గచ్ఛామి' నాటక ప్రదర్శన

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 30 : స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని శివునిపల్లి కేఆర్ గార్డెన్‌లో ఆదివారం సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు 'సంఘం శరణం గచ్ఛామి' ఉచిత నాటక ప్రదర్శన ఉంటుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్ కోర్నేలియస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి తరాలకు తెలియపర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ఆదేశాల మేరకు నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు కోర్నేలియస్ పేర్కొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలందరూ నాటక ప్రదర్శనను తిలకించాలని కోర్నేలియస్ కోరారు.

# క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యం

మల్కాపూర్‌లోబహుమతులను అందిస్తున్న నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 30 : చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత ఉంటుందని ఏసీపీ ఎస్ శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం స్థానిక బాలికల హైస్కూల్‌లో 67వ స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు రెండు రోజులు నిర్వహించారు. ముగింపు సమావేశానికి ఏసీపీ శ్రీనివాస్‌రావు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ ఉంటుందన్నారు. టోర్నమెంట్స్ కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండల స్థాయి టోర్నమెంట్స్‌లో 19 ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం షరోన్, ఎస్ఎంసీ చైర్మన్ బోసు శివ, పీఈటీలు జీ ప్రమోద్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ పీడీ శ్రీనివాస్, సాయికుమార్, రాము, రమేశ్, కొమురమ్మ, రాజు, సుధాకర్, రవికుమార్, చందర్, వెంటస్వామి పాల్గొన్నారు.

### మల్కాపూర్‌లో మండల స్థాయి క్రీడలు

చిల్పూరు : మండలంలోని మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలు విజయవంతమయ్యాయి. మల్కాపూర్, చిన్నపెండ్యాల, పల్లగుట్ట, రాజవరం, చిల్పూరు, లింగంపల్లి, శ్రీపతిపల్లి గ్రామాలకు చెందిన పాఠశాలల జట్లకు ఆటల పోటీలు నిర్వహించినట్లు ఫిజికల్ డైరెక్టర్ చుక్కమ్మ తెలిపారు. విజేతలకు బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్‌రెడ్డి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, పీఈటీలు చంద్రశేఖర్ రెడ్డి, వంశీకృష్ణ, చందర్, అజయ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు సాయిరెడ్డి, అలుగు అశోక్, వరప్రసాద్, రావణ్, సతీశ్, రంజిత్, రవి పాల్గొన్నారు.

## నేడు సీనియర్ సిటిజన్లకు సన్మానం

బచ్చన్నపేట, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు 80 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లకు యువ ఓటర్లకు సన్మానం చేస్తున్నట్లు తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి పది మంది చొప్పున సీనియర్ సిటిజన్లను, యువ ఓటర్లను బచ్చన్నపేటకు తీసుకురావాలని బీఎల్‌వోలను ఆదేశించారు.

## వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలి

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 30 : సీజినల్ వ్యాధులు ఉధృతమైన నేపథ్యంలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి డాక్టర్ సుగుణాకర్‌రాజు ఆదేశించారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఉన్నత శ్రేణి ప్రభుత్వాసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిచూసుకోవాలని కోరారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్లు మానస, అజయ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

లింగాలఘనపురం, సెప్టెంబర్ 30 : మండలంలోని నేలపోగులకు చెందిన ఆకుల చిన నర్సయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ దూసరి గణపతి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ఆకుల కృష్ణ, ప్రభాకర్, దూసరి వెంకన్న, బెజ్జం ఉపేందర్, అబ్బగోని ప్రదీప్ పాల్గొన్నారు.

## బైక్ దొంగ రిమాండ్

తరిగొప్పుల, సెప్టెంబర్ 30 : బైక్‌ను చోరీ చేసిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని బొత్తలపర్రె శివారు బొడ్రాయితండాకు చెందిన ముడికె చందర్ గత నెల 27న రాత్రి తన ఇంటి ముందు బైక్‌ను పార్కు చేసి నిద్రించాడు. ఉదయం చూడగా బైక్ కన్పించకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో శనివారం మరియపురం చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కట్కూర్‌కు చెందిన గొల్లెన సురేశ్ చోరీ చేసిన బైక్‌తో పట్టుబడినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు వెల్లడించారు.